


వందేమాతరం..

భారతీయతే మా నినాదం..

శ్రేయోభిలాషులు, పాత్రికేయులు మరియు బంధు మిత్రులకు **అక్షరం**

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

**అనుబంధ సంచిక**

గురువారం, 15 ఆగస్టు 2024 పేజీలు : 4


# ఇచ్చిన మాటకు కట్టుబడిన ప్రభుత్వం

- మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు
- వైరాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీతో పాటు ఉమ్మడి జిల్లా రైతులకు ప్రాణదారమైన సీతారాం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం వైరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. చేతకాని వాగ్దానాలు చేసి రైతుని మోసం చేసే ప్రభుత్వం మాది కాదు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతకాని మాటలు మాట్లాడి ఇంకా పలచన కావొద్దు. ఇప్పటికే కారు కూతలు కూశారు. అబద్ధపు మాటలతో ఇప్పటివరకు రైతులను మోసం చేశారు.

- ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్)

2లో..



## తెలుగోడి తెగువ, ధైర్యం
# భావి తరాలకు స్ఫూర్తి

- 30 ఏళ్ల పాటు తలను వేలాడ తీసిన బ్రిటిష్ ప్రభుత్వం.
- స్వాతంత్ర పోరాటంలో చరిత్ర లిఖించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్షరం న్యూస్:** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. ఈ పేరు వింటే చాలు,బ్రిటిష్ దొరలపై తిరుగుబావుటా ఎగురవేసిన తెలుగోడి సత్తా గుర్తుకు వస్తుంది. దేశ స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరిలూదిన పోరాట యోధుడి త్యాగం గుర్తుకువస్తుంది. మరణానంతరం కూడా ఉయ్యాలవాడ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం అనే వాస్తవం గుర్తుకువస్తుంది. బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, దేశ స్వాతంత్ర్యం కోసం తిరగబడి.. ఉరికొయ్యలకు వేళ్లాడిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. ఆ సమయం లో రాయలసీమ జిల్లాలు హైదరాబాద్ నవాబుల ఆధీనంలో ఉండేవి. అయితే, కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారిని దత్తత మండలాలుగా ప్రకటించిన నవాబులు వాటిని బ్రిటీష్‌వారికి అప్పగించారు. మిగతా2 లో..

## మహిళలు ఆర్థిక స్వావలంబన
# సాధించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ మరమ్మత్తులకు ప్రతిపాదనలు రూపొందించాలి
- ముత్తారంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్ ప్రారంభం
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

2లో





## హోరెత్తిన
# హర్ ఘర్ తిరంగా

**212 బెటాలియన్, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ : 212 బెటాలియన్, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తో హెూరెత్తించారు. "హర్ ఘర్ తిరంగ" 2024 "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమం ఈనెల 09నుండి 4 బుధవారం వరకు భారత ప్రభుత్వం యొక్క సాంస్కృతిక మరియు పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మిగతా2 లో..

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా
# అప్రమత్తంగా వ్యవహరించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలువృద్ధి చెందకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం శివరాంపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అందులో భాగంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటింటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని, డాక్టర్లు అప్రమత్తత పాటించి సీజనల్ వ్యాధులు సొకాకుండ తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలకు మిగతా2 లో..

# గురుకులాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలి**
**- గురుకులాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా చర్యలు**
**- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి**
**- రెసిడెన్షియల్ హాస్టల్స్ నిర్వహణ పై రివ్యూ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-14 అక్షరం న్యూస్:** జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్వహణ పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ˊమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సంక్షేమ హాస్టల్, రెసిడెన్షియల్ గురుకులాల, కేజీబీవి నిర్వహణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత హాస్టల్ వార్డెన్ లు, గురుకులాల ప్రిన్సిపాల్ లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో పారిశుధ్య నిర్వహణ, విద్యార్థులకు అందించే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ గా ఉండాలని, వర్షా కాలం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈగలు, దోమలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హాస్టల్ పరిసరాల్లో ఎక్కడ చుక్క నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో ఎక్కడ డార్క్ ఏరియా ఉండవద్దని, ప్రతి చోట లైట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. త్రాగు నీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. హాస్టల్స్ పరిసరాలలో ఎక్కడైనా పాములు, తేలు వంటి విషపు జీవాలు సంచారం ఉందా పరిశీలించాలని, ఒక వేళ ఎక్కడైనా విష జీవులను గుర్తిస్తే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాల వ్యాప్తి అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏఎన్ఎం ల ద్వారా విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, గురుకులాలలో అవసరమైన మందులు అందుబాటులో పెట్టాలని , వైరల్ జ్వరాలు లక్షణ గల పిల్లలకు వెంటనే వైద్య సహాయం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు , బాత్ రూం వినియోగించిన తర్వాత చేతులను విద్యార్థులు తప్పనిసరిగా శుభ్రం చేసుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హస్టల్స్ లలో స్టాఫ్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా వార్డెన్స్ చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారం వేడిగా ఎప్పటికప్పుడు తయారు చేసి అందించాలని, నిల్వ ఉంచిన భోజనం పెట్టవద్దని, వంటకు నాణ్యమైన సామాగ్రి , తాజా కూరగాయలను వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రెసిడెన్షియల్ గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ లలో ఫుడ్ పాయిజన్ వంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని, ప్రిన్సిపాల్స్ , హస్టల్ వార్డెన్ లు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలైశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్లు, గురుకులాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్:** ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు . ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలెక్టర్ టీ షర్ట్ లు అందజేశారు. ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మి, ఎడిఎం డి .పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగోడి తెగువ, ధైర్యం భావి తరాలకు స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

రాయలసీమ ప్రాంతానికి చెందిన ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సీతమ్మ, పెద్ద మల్లారెడ్డి దంపతుల కుమారుడు నరసింహారెడ్డి. నరసింహారెడ్డి తాత జయరామిరెడ్డికి బ్రిటిష్ ప్రభుత్వం పన్నులు, భూమిశిస్తూ వసూలు చేసే అధికారం అప్పగించారు. వారసత్వంగా పన్నులు వసూలు బాధ్యత తాత మరణం తర్వాత నరసింహారెడ్డి చేతికి వచ్చింది. అయితే, బ్రిటీష్ నిరంకుశత్వ పాలనపై ఆగ్రహంతో ఉన్న నర్సింహారెడ్డి బ్రిటిష్ దొరలపై మొదటిసారిగా 1842లో తిరుగుబాటు బావుట ఎగర వేశాడు. ప్రజలను పీడిస్తున్న కోవెలకుంట్ల తహసీల్దార్‌ను అంతమొందించాడు. 1846వ సంవత్సరంలో బ్రిటిష్‌వారి ట్రెజరీపై దాడి చేసి, బ్రిటిష్ సంపదను కొల్లగొట్టారు. నరసింహారెడ్డి తెగింపును చూసి అప్పటి బ్రిటీష్ సామ్రాజ్యం పునాధులూ వణుకు పుట్టింది.పర్యవసానంగా ఉయ్యాలవాడను పట్టించిన వారికి 10 వేల దినార్లు బహుమతి అందజేస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. చివరకు1847లో సంజామల మండలం జగన్నాథగుట్టపై కొందరు నమ్మక ద్రోహుల వల్ల నరసింహారెడ్డి బ్రిటిష్ ప్రభుత్వానికి చిక్కాడు. దీంతో నరసింహారెడ్డిని బందిపోటు దొంగ అంటూ 1847 ఫిబ్రవరి 22న కోవెలకుంట్ల పట్టణ సమీపంలోని జుర్రేరు ఒడ్డున ఉరి తీశారు. ఉయ్యాలవాడ ఉద్యమ స్ఫూర్తి ప్రజల మనసుల్లోంచి పోగొట్టి, వారిని భయపడేలా చేసేందుకు తెల్లదొరలు తమ క్రూరత్వాన్ని బయటపెట్టారు. నరసింహారెడ్డి తలను కోవెలకుంట్ల కోట గుమ్మానికి 30 ఏళ్లపాటు వేలాడదీశారు. బ్రిటీష్ వారికి ఎదురు తిరిగితే ఏమి జరుగుతుందో ప్రజలకు చూపెట్టి భయ బ్రాంతులకు గురి చేసి ప్రశ్నించే గొంతులను నొక్కి పెట్టె యోచన. కానీ ఆ యోచన తీరుగ బడింధి.ఆ చర్యలతో ప్రజల్లో భయం కాకుండా, స్వాతంత్ర్య ఆవశ్యకత తెలిసింది.తామెంత నీచమైన బతుకులు వెళ్లదీస్తున్నామో అర్థం అయ్యింది.బానిసత్వానికి ముగింపు పలకాలని, పోరాడితే ఎప్పటికైనా విజయం సాధించి తీరుతామనే భావన ప్రజల్లో పెరిగింది. అలా ఉయ్యాలవాడ' ప్రాణాలు వదిలిన వందేళ్లకు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆ స్వాతంత్ర్యం నేటికీ ఉయ్యాలవాడను స్ఫూర్తిగా తీసుకునేలా ఆ పేరు తెలుగోడి మనసులో నిలిచిపోయేలా చేసింది. మరి తెలుగోడు మరువలేని ఆ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట పటిమను స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఒక్కసారి మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన ఈ నాటి తరానికి, రాబోయే తరానికి ఓ తెలుగోడి ధైర్యం,తెగువ,పోరాట పతిమ, త్యాగం చెప్పాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి



(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులతో ముచ్చటించారు. వారికి అందుతున్న వైద్యము, మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రూమును, ఫార్మసీ స్టోరును, డాక్టర్ల గదితోపాటు రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించారు. కేంద్రమునకు ఏఏ కాలనీల నుంచి వైద్యం కొరకు వస్తారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు . ఈ తనిఖీలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, తహశీల్దార్ రాములు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

**ఇంకా రైతులు మోసపోరు..**

18 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ రిలీజ్ చేశాం మిగిలినవి కూడా రిలీజ్ చేస్తాం. తెల్లకార్డు లేకపోయినా పాసుబుక్ లేకపోయినా వారి పేరు మీద అప్పు ఉంటే తీరుస్తాం రైతు రుణ మాఫీ రెండు లక్షలు మాఫీ చేస్తున్నాము. ఎవ్వరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ, రాష్ట్ర ప్రభుత్వంను రైతులు ఆశీర్వదించాలి. నా జీవిత కోరిక నెరవేరింది గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలనే కోరిక నెరవేరుతుంది. ఇంకా 70శాతం పనులను సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ లాండ్ యాక్టివేషన్ జరగవలసి ఉంది. టన్నెల్ లు పూర్తి చేసి పాలేరు కు నీళ్లు ఇస్తాం కేవలం 80 రోజుల్లో వైరా రిజర్వాయర్కు నీరు అందిస్తున్నము. రెండు మూడు ఏళ్లలో సీతారామ ను పూర్తి స్థాయిలో నిర్మాణం చేసి పూర్తిచేస్తాం. రైతుల పండుగ, రాష్ట్ర పండుగ నేడు జరగబోతుంది. సీతారామ ప్రాజెక్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లింకు కేనాల ప్రారంభించుకుంటున్నాం. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని అనుకున్నారు కానీ టిఆర్ఎస్ గొంతులో ఇప్పుడు పచ్చి వెలక్కాయబడింది. 9 నెలలు కాకముందే బిడ్డ పుట్టాలని ప్రతిపక్ష నాయకులు అనుకుంటున్నారు. ప్రజలంతా గమనించాలన్నారు. ఈ రైతు సభకు పార్టీలకు అతీతంగా రైతులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్, జిల్లా కలెక్టర్ మహమ్మద్ ఖాన్, సిపి సునీల్ దత్ పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# హోరెత్తిన హర్ ఘర్ తిరంగా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించబడుతోంది. ఈ క్రమంలో బుధవారం నాడు సి.ఆర్.పి.ఎఫ్. 212 బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ (యట్టపాక గ్రామం) బ్యానర్‌పై బైక్ ర్యాలీని ప్రారంభించి, ఆంధ్ర ప్రదేశ్, అల్లూరి సీతారాం రాజు జిల్లా,స్థానిక గ్రామస్తులు, నవోదయ విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రభాత్ పేరి జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, చిన్న పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది కాకుండా, భారతీయ త్రివర్ణ పతాకాన్ని గ్రామస్తులు, పిల్లలకు పంపిణీ చేశారు."హర్ ఘర్ త్రివర్ణ" కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ, క్యాంపస్, సమీపంలోని ఇళ్లలో అమర్చారు. ఈ కార్యక్రమం దీపక్ కుమార్ ,శ్రీవాస్తవ, కమాండెంట్ – 212 బెటాలియన్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఇందులో గజేంద్ర బహదూర్ సింగ్, దినేష్ కుమార్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్,అజయ్ కుమార్, సునీల్ ఖించి, డిప్యూటీ కమాండెంట్, సబార్డినేట్ అధికారులు, సైనికులు అందరూ పాల్గొన్నారు. బెటాలియన్‌కు చెందిన వారు హాజరయ్యారు. . కార్యక్రమం ముగింపులో, హాజరైన వారందరికీ ఫలహారాలు మరియు స్వీట్లు మొదలైనవి కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో సుమారు 400 మంది పిల్లలు, ఉపాధ్యాయులు, స్థానిక గ్రామస్తులు మరియు సైనికులు ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇది కాకుండా, భారతీయ త్రివర్ణ పతాకాన్ని 12/08/24 మరియు 13/08/2024 తేదీలలో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పరిధిలోని డబ్బమార్క గ్రామం నుండి పోటక్‌పల్లి మరియు కిస్టారం గ్రామం వరకు ప్రభాత్ పేరిని తీసివేసి పంపిణీ చేయడంతోపాటు బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు.

## రామగిరి మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కలవేన శ్రీకాంత్ ముదిరాజ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 14 అక్షరం న్యూస్: రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైన కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపోతానికి గతంలో చేసిన కన్నా మరింత మెరుగ్గా కృషిచేయనట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి దుద్దిళ్ళ శ్రీను బాబు కి, తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నవీన్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కి, మంథని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ కి, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు కి,మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్కా - కొమరయ్య గౌడ్ కి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అరెల్లి కిరణ్ గౌడ్, పెండ్యాల రాజు కి మరియు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కలవేన శ్రీకాంత్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను పాటిస్తూ వచ్చే గ్రామపంచాయతీ, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేయనున్నట్లు తెలిపారు.

## జిల్లాలో మూడు లక్షల గొర్రెలకు మేకలకు నీలి నాలుక టీకా వ్యాధులు

**-జిల్లా పశు వైద్యాధికారి శంకర్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలో మూడు లక్షల ముప్పే ఒక్క వెయ్యి గొర్రెలకు, మేకలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయడం జరిగిందని జిల్లా పశువైద్యాధికారి శంకర్ అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట పశువైద్యా కేంద్రాన్ని బుధవారం సందర్శించి రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పరిహారక ప్రాంతాల్లో పశువులకు గొంతు వాపు వ్యాధి రాకుండా జిల్లాలో 4689 పశువులకు టీకాలు వేయగా అలాగే రామగిరి మండలంలోని సుందిళ్ల ,ముస్త్యాల గ్రామాలలో 1216 పశు వులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. అలాగే తెల్ల ఆవు పశు వులకు ముద్ద చర్మం వ్యాధి రాకుండా జిల్లాలో 50,447 వేల పశువులకు టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో రెండో విడత గొర్రెల పెంపకం10,500, వేల యూనిట్లు మంజూరు కాగా, ఇందులో 2,975 లబ్ధిదారులు డీడీలు కట్టడం జరిగిందని, ఇందులో 1267,యూనిట్లు కొనుగోలు చేయడం జరిగిందని, మిగతా 1612 యూనిట్లు ఈ స్కీమ్ నిలుపుదల చేయగా లబ్ధిదారుల ఖాతాలో వారి డబ్బులను జమ చేయడం జరిగిందని ఇంకా మిగతా 96 యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట మండల పశు వైద్యాధికారి దుర్గాప్రసాద్, లైవ్ స్టాక్ ఆఫీసర్ నారాయణ ఉన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-14 అక్షరం న్యూస్:** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జాతీయ రహదారి కోసం చేపట్టాల్సిన ,భూసేకరణ, పెండింగ్ ధరణి సమస్యలు , వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్లి మండలంలోవరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని, సంబంధిత రైతులు కలెక్టర్ వద్దకు ఆర్బిట్రేషన్ వచ్చే విధంగా చూడాలని, భూ సేకరణ పూర్తిచేసిన భూమిని వెంటనే జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో మంథని మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

**- మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 14 అక్షరం న్యూస్:** మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం ప్రతి ఒక్కరి భాధ్యత పర్యావరణాన్ని రక్షించాలి అని అన్నారు పెద్దవల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ దనం పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున జామ మజీద్ వారి ఆధ్వర్యంలో చందపల్లి రోడ్డు లోని ఈద్గా లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడాం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మేము కూడ పాల్గొంటాం అని ముందుకు వచ్చిన జామ మస్జిద్ పెద్దలకు మరియు వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చెట్లు మానవాళికి మనిషి మనుగడకు జీవనాధారం ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గ్రహించి చెట్లను పెంచడం వాటిని సంరక్షించడం చేయాలని తెలియజేశారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చైర్ పర్సన్ పిలుపునిచ్చారు చెట్టును మనం కాపాడితే ఆ చెట్టు మనల్ని కాపాడుతుందని మానవ జాతి మనుగడకు తొలి మెట్టు చెట్టు అని మనమందరం భాధ్యత తీసుకొని మన పరిసరాల చుట్టూ మన ఇళ్ల చుట్టూ మీరు పని చేసే కార్యాలయ ఆవరణంలో చెట్లను నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కంకణ బద్దులం కావాలని అన్నారు పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో దాదాపుగా రెండు లక్షల పైచిలుకు మొక్కలు నాటడం జరిగిందని అలాగే ఇంటింటికి పూలు పండ్ల మొక్కలను అందించడం జరుగుతుందని అందించిన పూలు పండ్ల చెట్లను ప్రతి ఒక్కరు కాపాడాలని రాబోయే తరాల వారికి వాటి ఫలాలను అందించే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్ షాహిదా సబీర్ ఖాన్ మేనేజర్ శివప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ నర్సరీస్ ఇంచార్జ్ సదానందం జామ మజీద్ సదర్ ఖలీల్ సాబ్దర్ ఫారూఖ్ జహీర్ ముకిమ్ జమిల్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మువ్వన్నెల జెండాతో కదం తొక్కిన బిజెపి శ్రేణులు, విద్యార్థులు



**- జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ...**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 14 అక్షరం న్యూస్:** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బిజెపి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం మార్కెట్ సెంటర్ నుండి కృష్ణవేణి పాఠశాల వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం అను నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను పంపిణీ చేసి ప్రతి ఇంటి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని వారిని కోరారు. బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మువ్వన్నెల జెండా ధరించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో కదం తొక్కారు. ర్యాలీ వెంటనే నినాదాలు చేస్తూ ఆనాటి స్వతంత్ర పోరాటాన్ని తలపింప చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, కాటారం మాజీ జెడ్పిటిసి చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం ఏర్పడి 78 సంవత్సరాల అయిన సందర్భంగా పోరాటంలో అమరులైన వారి నీ స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలు పెంచుకోవాలని మరియు ఈరోజు భారతదేశ%శీ% పటిష్టమైన నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా ప్రపంచంలోనే ఆగ్రహం దేశంగా తీర్చిదిద్దుకున్న నరేంద్ర మోడీ అని అన్నారు ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి జాతీయ భావాలు ఏర్పడతాయని అన్నారు ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మొలకమోహన్రావు, రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, ఇరుగురాల సంపత్, మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్ కమలాకార్ రొడ్డ విజయ్ సందీప్. శంకర్ స్కూల్ విద్యార్థులు వాణి సెకండ్ పాఠశాల ప్రగతి కృష్ణవేణి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

